విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 1 ఏప్రిల్ 2025 పేజీలు : 4 వేల : 2.00

# ఫిలిప్పీన్స్ దేశానికి తెలంగాణ బియ్యం

## కాకినాడ పోర్టులో ప్రారంభించిన మంత్రి ఉత్తమ్




తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 8 లక్షల టన్నుల ఎంటీయూ 1010 రకం ముడి బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఫిలిప్పీన్స్ తో? తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.అగ్రిమెంట్లో భాగంగా 12 వేల 500 టన్నుల బియ్యాన్ని ఏపీలోని కాకినాడ పోర్టు నుంచి ఓ భారీ నౌక ద్వారా పంపించటానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ క్రమంలోనే.. 2025, మార్చి 31వ తేదీన తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాకినాడ పోర్టుకు వెళ్లి.. ఫిలిప్పిన్స్ దేశానికి తెలంగాణ బియ్యంతో వెళుతున్న నౌకను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బియ్యం ఎగుమతుల తీరును ఆయన పరిశీలించారు. తెలంగాణలో పోర్టులు లేకపోకపోవడంతో పొరుగు రాష్ట్రం ఏపీ నుంచి ఫిలిప్పీన్స్?కు బియ్యం ఎగుమతి చేస్తోంది తెలంగాణ సర్కార్.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్?కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఒప్పందంలో భాగంగా తొలి విడతగా 12,500 టన్నుల బియ్యం పంపిస్తున్నామని చెప్పారు. ఇతర దేశాలకు కూడా బియ్యం ఎగుమతి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని.. ఈ మేరకు సంప్రదింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుందని.. ఇందులో తెలంగాణ రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. స్వయంగా నేనే వెళ్లి రైస్ ఎగుమతులపై ఇతర దేశాలతో చర్చిస్తానని తెలిపారు.


# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడం జరిగిందని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.సోమవారం రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొన్నారు. ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. వచ్చే రంజాన్ నాటికి ఈద్గాలు కబరస్థాన్ దర్గాలు కార్పొరేషన్ ఆధ్వర్యంలో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మంత్రి కొండ సురేఖ మురళీధర్ తెలిపారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కార్పొరేటర్, సోమిశెట్టి ప్రవీణ్, ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్, ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఎండి ముగ్ధం, ఎండి హసన్ అలీ బేగ్, ఎండి అంజాద్ దస్తగిరి, సర్వర్, షబ్బీర్, సాహిం, సిద్ధిక్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొనగా ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు, ఏర్పాటు చేయగా మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు సురేష్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# తెలంగాణ చల్లని కబురు...




తెలంగాణ వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగించేలా వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.భూ ఉపరితలం వేడెక్కడంతోనే ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. 2, 3 తేదీల్లో వానల కారణంగా వాతావరణం చల్లబడి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, వికారాబాద్, మహబూబ్నగర్, ఆదిలాబాద్, కుమురం భీమ్, వనపర్తి, నిర్మల్, జోగులాంబ గద్వాల్ తదితర జిల్లాల్లో వర్షం వర్షం కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# రాజీవ్ యువ వికాసం పథకంపై మంత్రి కీలక వ్యాఖ్యలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ,మైనార్టీల,వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమని, రాష్ట్రంలో ఉన్న యువతకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం ద్వారా రూ.50 వేల నుండి రూ.4 లక్షల వరకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల తర్వాత యువతకు ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమంలో అన్నికూలాల వారికి అవకాశమని ఆయన మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో రూ.లక్ష 50వేల ఆదాయం,పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపు అని, నిరుద్యోగ, నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవనశైలి మెరుగుపరిచేందుకు వారదర్శకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన నిధులు వాటికే ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, జిల్లా పాలనయంత్రాంగం దీనికి సహకరించాలన్నారు మంత్రి శ్రీధర్‌బాబు.

## నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండలో దారుణం

# యువతిపై గ్యాంగ్ రేప్



నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రసిద్ధ ఆలయం. ఊర్కొండ అంజన్నగా పిలుచుకునే ఆంజనేయ స్వామి ఆలయం. హైదరబాద్-శ్రీశైలం మార్గంలో కల్వకుర్తి దగ్గరలో ఉండే ఫేమస్ టెంపుల్.ఎప్పుడూ భక్తులతో సందడిగా ఉండే ఆలయ పరిసర ప్రాంతంలో జరిగిన దారుణ ఘటన కలకలం రేపింది. పవిత్రమైన దేవాలయం దగ్గర ఉన్నామనే ఇంగిత జ్ఞానం మరిచి క్రూర జంతువుల కంటే హీనంగా ప్రవర్తించారు మృగాళ్లు.వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలోని అంజన్న ఆలయం దగ్గర ఘోరం జరిగింది. ఆంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకోవడానికి దర్శనానికి వచ్చిన భక్తులు .. రాత్రి నిద్ర కోసం అక్కడే నిద్రించారు. మహబూబ్ నగర్ కు చెందిన ఓ యువతి కాలకృత్యాల కోసం ఆలయ సమీపంలోని గుట్ట ప్రాంతం వైపుకు వెళ్లగా.. ఎప్పటి నుంచి మాటు వేశారో తెలియదు. అమ్మాయిని బలవంతం చేయబోయారు.అమ్మాయి భయంతో గట్టిగా కేకలు వేయడంతో ఆమె బంధువు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. దీంతో బంధువుని చితకబాదారు. అడ్డు వస్తున్నాడని దాడి చేసి చేతులు కట్టేశారు. ఆ తర్వాత ఆ యువతిని బలవంతంగా గుట్ట ప్రాంతం అవతలివైపు ఎత్తుకెళ్లి గ్యాంగ్ రేప్ చేశారు.బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఊర్కొండపేట గ్రామానికి చెందిన 8 మంది ఆకతాయిలు ఈ పని చేసి ఉంటారని నిర్ధారణకు వచ్చారు. ఇందులో 6 మంది నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శవపేటిక అందజేత




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు సభ్యుల నుండి విరాళాలు సేకరించి శవపేటిక కొనుగోలు చేసి ఈరోజు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి శవపేటిక అందజేశామని రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ మాట్లాడుతూ రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఏర్పాటయి ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు కమిటీ నుండి ఎనిమిది లక్షల పైబడి ఆర్థిక సహాయాలు చేసామని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని గల్ఫ్ కార్మికులకు కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ గ్రామాభివృద్ధి, ప్రజాసేవకు కమిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సేపురీ గోపాల్ అన్నారు, మా కమిటీ ఆర్థిక సహాయలే కాదు బయట దేశంలో ఆపదలో చిక్కుకున్న కార్మికులకు కూడా తమ వంతుగా సహాయాలు చేస్తున్నామని గల్ఫ్ లో చనిపోయిన మృతదేహాలను స్వదేశం పంపించడానికి మా కమిటీ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికులకు గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కాంగ్రెస్ సర్కార్. 205 విడుదల చేసి గల్ఫ్ కార్మికులకు కొంతవరకు న్యాయం చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాలయాపన చేయకుండా గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ శవపేటిక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. శవపేటిక అవసరం ఉన్నవారు 9999753990-సేపూరి గోపాల్, 9888999974-పాలాజీ శ్రీనివాస్, 6305174200-శివనూరి శ్రీనివాస్, ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ శవపేటిక తేవడానికి విరాళాలు ఇచ్చిన కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, చింతగూడ గల్ఫ్ సంఘం నాయకులు, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు అనంతరం రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## ఎం జె పి లో 6,832 బ్యాక్ లాగ్ అడ్మిషన్లు ఉన్నాయి



**-డి సి ఓ సేరు శ్రీధర్...**

మంచిర్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర మరియు బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మార్చి 31 చివరి తేదీ గా ఉండగా మళ్లీఏప్రిల్ 6 వ తేదీ వరకు పొడిగించినట్టు ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,832 బ్యాక్ లాగ్ అడ్మిషన్లు ఉన్నాయని మెరిట్ లిస్ట్ ఆధారంగా విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్లు కేటాయించడం జరుగుతుందని అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా గాని లేదా సమీప మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు . ప్రవేశ పరీక్షకి సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 15 వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని మరింత సమాచారం కొరకు వెబ్సైట్ లో కానీ లేదా 040-23328266 ని సంప్రదించాలని తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



**-తెలియజేసిన. తెలంగాణ పత్రిక ఆర్ సి,రిపోర్టర్. నియోజకవర్గ ఇన్చార్జ్. కొప్పుల రమేష్ మహారాజ్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం లోని. రంజాన్ పర్వదిన పురస్కరించుకొని. నియోజవర్గ ప్రజలంతా అల్లా దయవల్ల. సుభిక్షంగా ఉండాలని. ఆయురారోగ్యాలతో. చల్లగా చూడాలని. రంజాన్ సందర్భంగా. ఆ దేవాది దేవుని వేడుకున్న. కొప్పుల రమేష్ మహారాజ్. మాట్లాడుతూ.రంజాన్ పండుగ ముస్లీం మతస్థులకు అతిపెద్ద పండుగ. నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు. (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. స్టాఫ్ రిపోర్టర్. రాపోలు. రాఘవులు. శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని ఆయన గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని కొప్పుల రమేష్ మహారాజ్.అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన



**-కొత్తగూడెం డిఎస్పి. ఏ ఆర్ రెహమాన్. మరియు నా గ సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. బోడ గుట్ట ప్రాంతంలోని. ఈద్గా ఆవరణలో. ముస్లిం సోదరులు కలిసి. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన. కొత్తగూడెం డిఎస్పి. ఏఆర్ రెహమాన్. మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. నాగ సీతారాములు. రంజాన్ పండుగ ముస్లిం మతస్తులకు అతిపెద్ద పండుగ నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ముస్లింలు కటోర ఉపవాస దీక్షలో ప్రార్థనలో క్రమశిక్షణ పాటిస్తారని,ఆయన గుర్తు చేశారు రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. మైనార్టీ నాయకులు. నయన్ కురేసి. ఎస్ కే కమర్. ఎండి అక్బర్. తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐసుజాతనగర్ మండల నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల వాస్తవ్యులు, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు - నాగమణి దంపతులు 31వ వివాహ వార్షికోత్సవంలో అడుగు పెడుతున్న సందర్భంలో వారి స్వగృహానికి వెళ్లి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు , జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సుజాతనగర్ సిపిఐ సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు ,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ , మాజీ ఎంపిటిసి మూడ్ గణేష్ భూక్య శ్రీను , వీర్ల దుర్గ ప్రసాద్ దండు సురేష్ మండే నాగేశ్వరావు , కొమరి కృష్ణ భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి




**-నీళ్ళ కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోంలి..**

**-గోదావరికి గండి ఎందుకు పెట్టారు...**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 (మన వార్త ప్రతినిధి)**

జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం. సీతారామ ప్రాజెక్టు ద్వారాజిల్లారైతాంగానికిసాగునీళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని , ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సోమవారంనాడుమంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు, ఈసందర్భంగా వెల్లడైన వాస్తవాలు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు,పని మధ్యలోనే ఆగిపోయింది. రిజర్వాయర్ లేదు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాకుండా గోదావరి జలాలు ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్ర దాగి ఉందని అన్నారు.నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం పెండింగ్లో ఉన్నాయి.జూలూరుపాడు వినోబా నగర్ నుంచి సాగర్ కాలువకు నీటిని అక్రమంగా మల్లించడం కోసం హడావుడిగా కాలువలు తవ్వారు, ఈ విషయాలు మేము గుర్తించామని ఆయన తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు,ఏప్రిల్ 12 న కొత్తగూడెం లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు,ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'



**-బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది...**

**-వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం..**

**-రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 (మన వార్త ప్రతినిధి )**

అనాదినుంచిమతసామరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్బంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్దాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ , మార్చి 31 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లీంలకు సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని , ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు..



**ఇల్లంతకుంట మార్చి 31 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని మండల కేంద్రంతో పాటు మండలములోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం రోజున రంజాన్ పర్వదినం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు.అలాగే మండలం లోని రేపాక గ్రామములో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసలు చెసి సోమవారం రోజున రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఈద్గా వద్ద ప్రత్యక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల నూర్ బాషా సంఘం అధ్యక్షులు మొహమ్మద్ సలావొద్దీన్ మాట్లాడుతూ ముస్లిం కులస్థులకు రంజాన్ మాసం అత్యంత ప్రాముఖ్యత గల మాసం అని ఈనెల రోజులు లు పాటు ముస్లిం కులస్థులు ఉపవాస దీక్షలో ఉండి ఆ అల్లహ ను అందరు బాగుండాలని వారి సమస్యలు రాకుండా చుడాలని నమాజ్ లో ప్రార్ధించడం జరుగుతుంది అని ఈ నెల రోజులు మాకు అన్ని విధాలుగా మాకు వెన్నుండి మాకు ఉపవాస దీక్షలు లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన ఇతర కులస్థుల వారికి మా మండల నూర్ బాషా సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మౌల్వి సాబ్ ముంశాద్.రేపాక గ్రామ శాఖ అధ్యక్షులు మొహమ్మద్ మైమూద్.కులస్థులు మొహమ్మద్ హుస్సేన్.యూసుఫ్అలీమ్.సమీర్.నసీరొద్దీన్.హైమద్ హుస్సేన్.మహేబూబ్ అలీ.వలి.షబ్బీర్ సాధిక్ ముస్లిం సోదరులు అందరూ ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన..



**ఇల్లంతకుంట మార్చి 31 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలో సోమరంపేట గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గత 20 రోజులుగా వేషధారణ కళాకారులకు శిక్షణ ఇచ్చినటువంటి అన్నాజీ సత్తయ్య గురువు ఏఎంసీ డైరెక్టర్ ఐరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఇల్లంతకుంట మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మూడ పెళ్లి అశోక్ తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.అదేవిధంగా వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత నాటక ప్రదర్శన కళాకారులను కూడా సన్మానించడం జరిగింది.సోమారంపేట గ్రామానికి చెందిన జానపద ఫోక్ సింగర్ గా గుర్తింపు వచ్చినటువంటి గైని శ్రీనివాస్ గౌడ్ రానున్న రోజుల్లో మంచి గాయకుడిగా పేరు తెచ్చుకోవాలని కూడ సన్మానించడం జరిగింది.

# ఈద్గాల వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు



**శంకరపట్నం:మార్చి31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని ఈద్గాల వద్ద సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు.శంకరపట్నం మండలం మొలంగూర్,కేశవపట్నం అంబాలపూర్,కరీంపేట,తాడికల్ కొత్తగట్టు,గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేశారు. ముస్లిం హిందువులు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చట్టం సవరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ కొంతమంది ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈద్గాల వద్ద కేశవపట్నం ఎస్సై రవి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొలంగూర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి జహీర్,కేశవపట్నం అధ్యక్షుడు కాజా హుస్సేన్,తాడికల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు రఫీ, అంబల్పూర్ అధ్యక్షుడు రహీం,కరీంపేట అధ్యక్షుడు అజీమొద్దిన్,కొత్తగట్టు అధ్యక్షుడు చాంద్ పాషా,మజీద్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు...



**చిన్న శంకరం పేట,మార్చి 31(మన వార్త)**
చిన్న శంకరం పేట మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈదుగా వద్ద చిన్న శంకరంపేట,రుద్రారం గ్రామాలకు సంబంధించిన ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై సామూహికంగా ప్రార్థన నిర్వహించారు. చిన్న,పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం అలైబలై చేసుకొని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మోలీసాబ్ మాట్లాడుతూ రంజాన్ మాసం నెలరోజుల కఠినంగా ఉపవాస దీక్షలో చేయడం జరుగుతుందని,రంజాన్ మాసం పురష్కరించుకొని ఆర్థికంగా ఉన్న ముస్లిం సోదరులు పేదవారికి దానధర్మాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి...



**-కనీస వసతుల కల్పనకు 28 వార్డులకు రూ.10 లక్షల చొప్పున నిధులు..**
**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**వేములవాడ , మార్చి 31 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
ప్రజలు, విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు.ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.గతంలో మళ్ళిపోయిన 20 కొట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు.వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని,అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించబోతున్నామని ప్రకటించారు.మూల వాగులో గుడి చెరువులో మురుగునీరు కలవకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు,రూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సాగరం వెంకట స్వామి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోని ముస్లిం సోదరి సోదరిమనులకు "రామదన్ కరీం ముబారక్"



**శేరిలింగంపల్లి, మార్చి 31 (మన వార్త ప్రతినిధి)**
రాష్ట్రం లోని ముస్లిం సోదరి సోదరిమనులకు "రామదన్ కరీం ముబారక్" తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల డోయిన్స్ టౌన్షిప్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని కొండపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా వారి స్వగృహంకు వెళ్లి "రంజాన్ ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐక్యమత్యంతో జరుపుకోవాలని అన్నారు. ఆ అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి..



**-5వ తేదీలోగా కార్యాలయాల్లో అందజేయాలి..**
**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**వేములవాడ, మార్చ్ 31 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ్, జైన్ మరియు పార్శి)లకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.

# ఉగాది సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ ను కలసిన యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యులు



**శేరిలింగంపల్లి, మార్చి 31 (మన వార్త ప్రతినిధి)**
విశ్వావసు నమః సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ యువనేత, మియాపూర్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ తన బృందంతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను నల్లగండ్ల లోని ఆయన నివాసం లో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు శరత్, వినోద్, వంశీ, కామినేని వాసు, ప్రవీణ్, నాగసాయి, సింహాచలం, చారి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమగల్ల మా పల్లె కనగర్తి ప్రోమో మరియు పోస్టర్ విడుదల




**జమ్మికుంట, మార్చి 31( మన వార్త ప్రతినిధి):**
తను పుట్టి పెరిగిన ఊరిమీద మమకారంతో పల్లెలోని అందాలను మరియు పల్లె ప్రజల మధ్య ప్రేమనురాగాలను వర్ణిస్తూ పుల్ల సతీష్ కనగర్తి గ్రామం పైన పాట రాశారు.ఈ పాటను గ్రామం లోని పెద్దలు ఆదరించి తమ వంతు సహాయ సహకారాలు అందించి ముందుండి నడిపిస్తూ పాట ఆడియో మరియు వీడియో చిత్రికరణలో గ్రామ పెద్దలు ముఖ్య పాత్ర పోషించారు.ఈ పాటకు సంగీతం మేకల భరత్ కుమార్ అందించగా రామంచ భరత్, రామంచ రాజు,రామంచ సురేష్, దొగ్గేల శ్రీధర్,జీడి సుధాకర్ మరియు పుల్ల సతీష్ కు పాడగ వీడియో చిత్రీకరణ నిట్టురి రామారావు చేశారు.ఈ ఉగాది సందర్భంగా ప్రేమగల్ల మా పల్లె పాట కనగర్తి పోస్టర్ మరియు ప్రోమో విడుదల చేశారు. పాటకు సహకరించిన ఊరి ప్రజల ప్రేమానురాగాలు మర్చిపోలేనివని పాట రచయిత పుల్ల సతీష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలిని కాపాడిన యువరైతు పుల్ల కిరణ్



**– పుల్ల కిరణ్ ని అభినందించిన సీఐ హరికృష్ణ**

**కమలాపూర్ మార్చి 31(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు )**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని మరిపెల్లిగూడెం గ్రామానికి చెందిన పుల్ల కిరణ్ తన వ్యవసాయ భావి వద్ద తీవ్ర ఎండకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న జాతీయ పక్షి నెమలి ని చూసి కమలాపూర్ సిఐ హరికృష్ణ కి సమాచారం ఇవ్వగా సిఐ ఆదేశాల మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అశోక్ హన్మకొండ కి వెళ్లి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ నెమలిని కాపాడిన యువ రైతు పుల్ల కిరణ్ ని కమలాపూర్ సిఐ హరికృష్ణ మరియు గ్రామ ప్రజలు కిరణ్ ను అభినందించడం జరిగింది.

## కొండ మైసమ్మ జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ , మార్చి 31 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
కొనరావుపేట మండల కేంద్రంలోని కొండ మైసమ్మ జాతర మహోత్సవంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాధాస్వామి సత్సంగ్ సంత్ సమ్మేళన కార్యక్రమం...



**జమ్మికుంట, మార్చి 31(మనవార్త)**
రాధాస్వామి సత్సంగ్ జమ్మికుంట శాఖ సమ్మేళన కార్యక్రమము సోమవారం రోజున రాధాస్వామి సత్సంగ్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు రామకృష్ణ సత్యనారాయణ మోహన్ సింగ్ లు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ప్రేముగ మహారాజు భావ దత్త జయంతి సందర్భంగా జమ్మికుంట లోని రాధాస్వామి సత్సంగ్ మందిరంలో సంత్ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు నిత్యం రాధాస్వామి ఆరాధన చేయాలని అందరూ సన్మార్గంలో నడిచి ఇతరులకు ఎంతో ఆదర్శప్రాయంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాస్వామి సత్సంగ్ కమిటీ సభ్యులు రావికంటి సురేందర్, కరంకొండ ఆంజనేయులు, రాజ వీరు రాధాకృష్ణ, సరోజన, శ్రీదేవి, సారంగపాణి లతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి



**–బీసీ అజాధి రాష్ట్ర అధికార ప్రతినిధి:బోంగొని అభిలాష్ గౌడ్...**
**శంకరపట్నం:మార్చి31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని,తెలంగాణ బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ మొదటి వారంలో శంకరపట్నం కేంద్రంలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరావధిక రిలే నిరాహార దీక్షలను ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అభిలాష్ గౌడ్ బొంగోని తెలిపారు.ఈ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలు గా ఈ దేశాన్ని నడిపిస్తున్న బీసీ వర్గాలు నేటికీ వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతు న్నారని జనాభాలో52% శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని హక్కులు హరించబడు తున్నాయని అన్నారు. స్వాతంత్ర భారతదేశంలో బీసీలు బానిసలుగా మార్చబ డ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బీసీల విముక్తికోసం బీసీ ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు.దేశవ్యాప్తంగా కుల గణన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కానీ ప్రభుత్వం తమ కుర్చీలు కాపాడుకోవడానికి బీసీలను మోసం చేస్తుందని అన్నారు. కాబట్టి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ దేశ వ్యాప్త ఉద్యమంతో కులగణన సాధించేందుకు గత 15 రోజులుగా డిల్లీలో అన్ని రాజకీయాల పార్టీల కార్యాల యాల్లో నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ,కుల గణన కోసం ఒప్పిస్తున్నారని,ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బీసీల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కి మద్దతుగా శంకరపట్నం మండల కేంద్రంలో నిరవధిక నిరాహార దీక్ష సిబ్బంది ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడిక్యాల భాస్కర్,ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్,యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పంజల రేవంత్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు,గాజవెల్లి మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I ర్యాంకు సాధించిన సాహితిని సన్మానించిన ముదిరాజ్ సంఘం కల్వకుర్తి తాలూకా



**సభ్యులు కల్వకుర్తి. మార్చి 31 మన వార్త ప్రతినిధి**
నిన్న వెలువడిన తెలంగాణ గ్రూప్ – 1 ఫలితాల్లో కల్వకుర్తికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మొహరిర్ వెంకటరమణ – రాజ్యలత గార్ల కూతురు డాక్టర్.మొహరీర్ సాహితిరాష్ట్రంలో 45 వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కుల సంఘం ముదిరాజ్ సేవకుల తరపున వారి ఇంటికి వెళ్లి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం గౌరవాధ్యక్షులు కరెంటు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,కోట్ల రామకృష్ణ, ఉదయ భాస్కర్, మొహరీర్ రాజేంద్ర కుమార్, కొప్పుల శ్రీను, కొత్తూరు రమేష్, శ్రీపురం శివప్రసాద్, మోహరిర్ జనార్ధన్,రాజేందర్, దారమోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ వేములవాడ ఆధ్వర్యంలో ఘనంగా పంచాంగ శ్రవణం





**వేములవాడ, మార్చి 31(మనవార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళలు కుటుంబంతో సహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పుర ప్రముఖులకు ఘనంగా సన్మానం చేశారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం మరియు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వాసవి క్లబ్ డివైన్– కట్కూరి సంతోష్వాసవి క్లబ్ వనిత క్వీన్స్ అధ్యక్షురాలు– నరాల సంధ్య ఎస్ఆర్ఆర్ కపుల్స్ క్లబ్, వాసవి మిత్ర మండలి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులు శ్రీ బుస్సా శ్రీనివాస్ , సత్రం కోశాధికారి కటకం కిషన్ , వాసవి అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ , సత్రం జాయింట్ సెక్రెటరీ కట్కూరి శ్రీనివాస్ , మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కటకం నాగరాజు , జిల్లా మహిళా అధ్యక్షురాలు దైత లత ,ఫుడ్ కమిటీ డైరెక్టర్ దైత సతీష్ , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరాల శ్రీనివాస్ , డిస్టిక్ ఆఫీసర్ వంగల కిరణ్ కుమార్ , రీజనల్ చైర్ పర్సన్ తాటికొండ పవన్ కుమార్ , జోనల్ చైర్ పర్సన్స్– దైత సంపత్ కుమార్ మరియు తాటికొండ వాణి, క్లబ్ అధ్యక్షులు కట్కూరి సంతోష్, నరాల సంధ్య, క్లబ్ సెక్రటరీలు బొడ్ల ప్రసాద్, కట్కూరి అనురాధ, వనిత క్వీన్స్ కోశాధికారి దైత స్రవంతి, క్లబ్ సీనియర్ సభ్యులు కొమరవెల్లి సంతోష్, నరాల శ్రీధర్, క్లబ్ సభ్యులు మరియు పట్టణ సంఘ నాయకులు, పట్టణ సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.పురోహితులు బాయ్ మిథున్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది.



## ఉరుకొండ పేట ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రంలో వివాహితపై 8 మంది గ్యాంగ్ రేప్



**ఉరుకొండ. మార్చి 31. మన వార్త ప్రతినిధి.**
ఊర్కొండ మండలం లో దారుణం జరిగింది. ఊర్కొండపేట గ్రామ పబ్బతి ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన వివహిత పై అత్యాచారం తెలంగాణ రాష్టం లో సంచలనం రేపింది. వివరాలలోకి వెళ్తే ఉరుకొండ మండల కేంద్రంలోని ఉరకొండ పేట లో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ దర్శనానికి వచ్చిన ఓ వివాహిత రాత్రి సమయం లో బహిష్టి కోసం గుడి నుండి బయటకు వెళ్ళింది.అదే సమయంలో అక్కడే మాటు వేసి కూర్చున్న కామందులు ఆమె పై దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డారు.8 మంది అత్యాచారానికి పాల్పడారు.ఉదయం మహిళా పోలీస్ పిర్యాదు చేయడం తో విషయం వెలుగులోకి వచ్చింది. నాగర్ కర్నూల్ ఎస్పీ మరియు నాగర్ కర్నూల్ అదనపు ఎస్పీ. కల్వకుర్తి సీఐ నాగార్జున తో ఘటన స్థలాన్ని పరిశీలించి 7మంది నిందితులను పట్టుకున్నారు మరొకరికోసం గాలిస్తున్నారని సమాచారం పోలీసులు సంఘటన లో బాధిత మహిళను వైద్యపరీక్షల కోసం కల్వకుర్తి హాస్పిటల్ కీ తరలించారు. నిందితులని నాగర్ కర్నూల్ తరలించారాని సమాచారం.

## భక్తీ శ్రద్ధలతో రంజాన్ వేడుకలు...



**జమ్మికుంట, మార్చి 31( మన వార్త ప్రతినిధి):**
దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షల ముగింపు వేడుక రంజాన్ రంజాన్ వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ముస్లింలు ఈద్గా లకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్వం మానవాళి సుఖ సంతోషాలతో ఉండేలా అల్లాను ప్రార్థించినట్లు మత పెద్దలు పేర్కొన్నారు.మతాన్ని ఆచరిస్తూ సన్మార్గంలో ప్రయాణించాలని సూచించారు. పార్టీలకతీతంగా తాజా , మాజీ ప్రజా ప్రతినిధులు రంజాన్ వేడుకల్లో పాల్గొని అలాయి బలాయి తీసుకొని శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ చరవానిలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీఐ రవి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్ వి ఎస్ ఎస్ జన్మదిన వేడుకలు



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి31, మనవార్త.**
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, ప్రజానాయకుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మోహన్ రెడ్డి,చంద్రమౌళి, రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డిగోపి,రమేష్ సురేందర్, ప్రతాప్ రెడ్డి,నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు రవికాంత్,ఇతర నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొనటం జరిగింది.